


సంస్థాన్ నారాయణ్‌పూర్ గ్రామాభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం: గ్రామ సభ నిర్వహణ

తేదీ: 20.06.2026

గ్రామ సర్పంచ్ కార్యాలయంలో సంస్థాన్ నారాయణ్‌పూర్ గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది.

ఈ సభకు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వామి బాలచంద్ర గారు హాజరయ్యారు. గ్రామాభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించే దిశగా సభ్యులతో విస్తృతంగా చర్చించారు.

ప్రణాళిక ముఖ్యాంశాలు:

1. మొదటి సంవత్సరం: అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన తక్షణ కార్యక్రమాలపై చర్చ.
2. 2వ మరియు 3వ సంవత్సరం: ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజా భాగస్వామ్యం - P4 మోడల్ ద్వారా గ్రామంలో అందించాల్సిన సదుపాయాలపై కసరత్తు.

3. 5 సంవత్సరాల లక్ష్యం: గ్రామాన్ని స్వయం సమృద్ధి గ్రామంగా తీర్చిద్దేందుకు దీర్ఘకాలిక లక్ష్యాల నిర్దేశం.

మొదటి విడత కార్యాచరణ:

- వచ్చే 9 నెలల్లో గ్రామంలోని కనీసం 100 మంది నిరుద్యోగ యువతీయువకులకు వసతి, భోజనం సహా ఉచిత ఉపాధి శిక్షణ అందించాలని నిర్ణయం.

- గ్రామంలో ఉచిత ట్యూషన్ తరగతుల నిర్వహణ.

- ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన.

కార్యక్రమంలో భాగంగా, మొదటి విడతలో 16 మంది యువకులకు ఇబ్రహీంపట్నంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా, గ్రామంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

చివరగా, గ్రామంలోని అన్ని సంఘాలు, ఉపసంఘాల సభ్యులకు ఈ ప్రణాళికపై అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని తీర్మానించారు. - Team abhaya